

2లో

## బొలెరో వాహనం ఢీకొని బైక్ పై వెళ్తున్న యువకుడు మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 19 ఆదివారం సంపుటి : 28 సంచిక : 123

# బస్సు ఎప్పుడు వస్తుందో చెప్పండయ్యా?

- బస్సుల రాక పోకలు మాకేం తెలుసు అంటున్న సిబ్బంది
- ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య సమాధానంతో ప్రయాణికుల ఇక్కట్లు






అగ్ని న్యూస్,మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బస్సుల రాకపోకల వివరాలను గురించి ప్రయాణికులు వెళ్లి ఆర్టీసీ విచారణ కౌంటర్ లో అడిగితే ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్తున్నారని వాపోతున్నారు.బస్సులు ఎప్పుడొస్తాయో ఏమో మాకేం తెలుసు అని మండిపడుతూ నిర్లక్ష్యపు సమాధానమిస్తున్నారని ప్రయాణికులు అంటున్నారు.బస్సు సౌకర్యాలు లేక గంటల తరబడి వేచి చూస్తూ ప్రయాణికులు ఉసూరుమంటూ నానాగచాట్లు పడుతున్నారు.అధికారులు ఉన్నా ప్రయోజనం లేదని ప్రయాణికుల సమస్యలు పట్టించుకోవట్లేదనీ ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికుల సమయాన్ని, ఓపికను వృధాకాకుండా బస్సుల వేళలు రాకపోకల సమాచారాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.


## రాజీ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు:
రాజీ అవకాశాన్ని కక్షి దారులు సద్విని యోగం చేసుకోవాలని న్యాయమూర్తులు కోరారు.జూన్ 29 న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవా అధికార సంస్థ తరపున న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు,బ్యాంకు అధికారు లకు బి.యస్.ఎన్.ల్ అధికారులకు శనివారం సమీక్ష సమావేశం

2లో

## పెట్రేగిపోతున్న మట్టి మాఫియా



2లో

## బొలెరో వాహనం ఢీకొని బైక్ పై వెళ్తున్న యువకుడు మృతి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు: బొలెరో వాహనం ఢీకొని పల్సర్ బైక్ పై వెళ్తున్న యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం తర్లుపాడు మండలంలోని సీతానాగుల వరంగ్రామ సమీపంలో చోటు చేసుకుంది. అటుగా వెళుతున్న ప్రయాణికులు తెలిపిన వివరాలమేరకు తర్లుపాడు నుండి మార్కాపురం వైపువెళ్తున్న బొలెరో వాహనం, మార్కాపురం నుండి తర్లుపాడు వైపు ప్రయాణిస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు దూదేకుల సుభాని (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీ కొట్టిన బొలేరో వాహనం డ్రైవరు పరారీలో ఉన్నాడు. మృతుడు బెస్తవారిపేట గ్రామానికి చెందిన వ్యక్తి కాగా మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు, భార్య కలరు. విషయం తెలుసుకున్న తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని దగ్గర ఉండి తనే స్వయంగా మృతదేహన్ని ఎత్తి పోస్టు మార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని చెర్లోపల్లె గ్రామం ఎడవల్లి పెద్ద చెరువు చర్లపల్లి సమీపంలో విచ్చలవిడిగా మట్టి మాఫియా చెలరేగిపోతోంది. తెల్లవారుజాము నుండి ఇష్టారాజ్యంగా చెరువులోని మట్టిని చుట్టు పక్కల ఇటుకుల బట్టీలకు,ప్లాట్లకు తరలిస్తున్నారు.ఎన్నికలు ముగిసిన అధికారులు అటు ఇరిగేషన్ వారు, రెవిన్యూ శాఖ ఎవరు గానీ పట్టించుకోకపోవడం తో అంతా మాదే రాజ్యం అన్న విధంగా మట్టి మాఫియా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజీ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి

నిర్వహించారు.ఈ సమావేశం నకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ లోక్ అదాలత్ మాత్రమే జరుగుతున్నాయని కావున అధికారులు అందరు ఎక్కువ కేసులు రాజీ చేయాలని, ప్రజలందరు ఈ ఆవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో కుటుంబంలోశాంతి నెలకొంటుందని కావున పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అన్ని రకముల సివిల్ కేసులు,రాజీ పడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులు ముందుకు రావాలని జడ్జిలు కోరారు.




## కొమరోలు గ్యాస్ ఏజెన్సీ లో చోరీ



అగ్ని న్యూస్,కొమరోలు: కోమరోలులోని చెక్ పోస్టు వద్ద ఉన్న ఎలీషా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో శుక్రవారం అర్ధ రాత్రి సమయంలో చోరీ జరిగింది. ఆఫీస్ షట్టర్ ను గడ్డపార సహాయంతో ఎత్తి తలుపుకు ఉన్న అద్దాలను ధ్వంసం చేసి, దొంగలు లోపలికి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్లో ఉన్న రూ.10,000 నగదును దొంగలు తీసుకువెళ్లారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం శాఖా గ్రంధాలయంలో గ్రంథ పాలకులు జి వి శివారెడ్డి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సచివాలయం మహిళా పోలీస్ కుమారి వై శిరీష పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసమును గురించి విద్యార్థులకు చదరంగంలో మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో 8 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది.విద్యార్థులు పుస్తకాలు చదవటం, కథలు వినడం ,ఆటలు ఆడుకోవడం జరిగినది.

## కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించం



### - గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య

అగ్ని న్యూస్,గిద్దలూరు: కౌంటింగ్ సమయంలో ఘర్షణలు చేస్తే ఉపేక్షించమని గిద్దలూరు సీఐ సోమయ్య అన్నారు. ప్రతిఒక్కరు ప్రశాంతమైన వాతావరణం లో జీవించాలని కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# నవధాన్యాల సాగు రైతన్నకు బాగు






అగ్ని న్యూస్, పెద్దారవీడు: నవధాన్యాల సాగు రైతన్నకు బాగు అని ప్రకృతి విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిని తెలిపారు. దోర్నాలమండలం పెద్ద బొమ్మలా పురంగ్రామంలో ప్రకృతి వ్యవసాయ యువ రైతు అమిరెడ్డి శ్రీనివాసరెడ్డి వినూత్నంగా నవధాన్యాల సాగు చేస్తున్నారు. 30 రకాల విత్తనాలను 12కేజీలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఘనజీవామృతం, గట్టు మన్ను, బూడిదతో విత్తన గుళికలు తయారుచేసి పొలంలో వెదజల్లారు. నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి సారవంతమవుతుందని భూమిలోని తేమ శాతం ఆరిపోకుండా ఉంటుందని భూమిలో మనకు ఎన్నోరకాల మేలు చేసే సూక్ష్మ జీవులు వృద్ధి చెంది వర్షం నీరు వృధాగా వెళ్ళిపోకుండా నవధాన్యాల సాగు ద్వారా భూమిలోకి ఇంకుతుందని నవధాన్యాలు వేసిన 45 రోజుల తర్వాత భూమిలో కలియదున్ని ప్రధాన పంట వేసుకుంటే మంచి దిగుబడులువస్తాయని తెలిపారు. ఇప్పుడు వర్షం లేటుగా పడిన ప్రధాన పంట దెబ్బతినకుండా తట్టుకుంటుందని పెట్టుబడి తగ్గుతుందని నవధాన్యాల సాగు చేయడం వల్లరసాయనాలకు పెట్టే ఖర్చులో 90 శాతం పెట్టుబడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పూడికతో నిండిపోయిన పంట కాలువ పరిస్థితిపై ఇరిగేషన్ జె.ఈ స్పందన




అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక ఇరిగేషన్ పంట కాలువ పూడికతో, చిల్ల కంపలతో చెత్తాచెదారంతో పూర్తిగా నిండిపోయింది. పూడికతో నిండిపోయిన పంట కాలువ పరిస్థితిపై గిద్దలూరు ఇరిగేషన్ జె.ఈ విశ్వనాథ్ మాట్లాడుతూ పట్టణం గుండా ప్రవహించే ఇరిగేషన్ పంట కాలువ లోకి నివాస గృహాలకు సంబంధించిన డ్రైనేజీ కాలవలు ఉండడం వలన డ్రైనేజీ నీరు మొత్తం చేరుతుందని అదేవిధంగా నివాసంలో ఉండేవారు చెత్తాచెదారం వెయ్యడం వలన ఇరిగేషన్ కాల్వలో చెత్త పేరుకు పోతుందని తెలిపారు. ఈ విషయంపై గురించి గత ఐదు సంవత్సరం నుంచి నగర పంచాయతీ కమిషనర్ కార్యాలయానికి తెలియపరిచినా వారి నుంచి ఎటువంటి స్పందన లేదని తెలిపారు.

# కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించం

- సీఐ రామకోటయ్య



అగ్ని న్యూస్,కంభం: కౌంటింగ్ సమయంలో ఘర్షణలు చేస్తే ఉపేక్షించమని కంభం సీఐ రామకోటయ్య అన్నారు. శనివారం కంభం పోలీస్ స్టేషన్ లో పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పులి రాజేష్, మండల ఇరుపార్టీ ల నాయకులు పాల్గొన్నారు.

# సింధూరి సూపర్ మార్ట్ లో చోరీ




అగ్ని న్యూస్, కంభం : కంభంలోని సింధూరి సూపర్ మార్ట్ లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగింది. షాప్ షట్టర్ ను ధ్వంసం చేసి దుండగులు షాప్ లో ప్రవేశించి క్యాష్ కౌంటర్లో ఉన్న నగదును అపహరించుకొని వెళ్లారని షాప్ యజమాని తెలిపారు. శనివారం ఉదయం షాప్ తెరవడానికి వచ్చిన యజమానికి దొంగలు పడ్డారని గ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకొన్న కంభం ఎస్సై పులి రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# ద్విచక్ర వాహనం, బొలెరో ఢీ

## - ద్విచక్ర వాహనదారుడికి గాయాలు



అగ్ని న్యూస్, కంభం : కంభం పట్టణంలోని స్థానిక అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బొలెరో- ఆటోని ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న బేల్దారి మేస్త్రికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## పెట్రోల్ బంక్ యజమానులకు ఈసీ హెచ్చరిక



అగ్ని న్యూస్,విజయవాడ: ఎన్నికల కోడ్ ప్రకారం కంటైనర్లు, సీసాలో పెట్రోల్, డీజిల్ పోయొద్దని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ ద్వారా పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే పెట్రోల్ బంకుల లైసెన్సులు రద్దు చేస్తామని ఈసీ స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

# రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి.. నలుగురికి గాయాలు



అగ్ని న్యూస్,పొదిలి : మండలంలోని కంబాలపాడు - పోతవరం మధ్యలో అప్పి ఆటోను లారీ ఢీ కొట్టిన సంఘటన లో ఒకరు మృతి చెందగా, నలుగురికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపినవివరాల ప్రకారం వేగంగా వస్తున్న లారీ అప్పి ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలు కాగా నలుగురిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

# దానిమ్మ తోట కు నిప్పు పెట్టిన దుండగులు




అగ్ని న్యూస్,పెద్దారవీడు: పెద్దారవీడు మండలంలోని తంగిరాలపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తడిక మళ్ళ బాలుడు కు చెందిన దానిమ్మ తోట కి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. బాలుడు గతంలో మండల టీడీపీ అధ్యక్షుడు గా పనిచేశారు. అనంతరం ఆయన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో చేరారు. జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గా పనిచేస్తూ తాజా గా జరిగిన సార్వత్రిక ఎన్నికల కు ముందు తిరిగి టీడీపీ లో చేరారు. కాగా దానిమ్మ తోట కు నిప్పు పెట్టిన విషయంతెలుసుకున్న సచివాలయం సిబ్బంది, తోటను పరిశీలించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)